సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 3 నవంబర్ 2024 పేజీలు 8

మహనీయుల సేవలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించటంలో..

# ముందుంటారు సీఎం చంద్రబాబు

**బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం : మంత్రి కొలుసు పార్థ సారధి**




**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం చేయటం లేదని ప్రతిపక్షాలు విమర్శించటం మిగతా 2లో...



## దీపావళి రోజు ఇళ్లలో దీపం వెలిగించిన ఘనత చంద్రబాబుది

వివరాలు 2లో

# గుంతల రహిత జిల్లానే లక్ష్యం

**రహదారుల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం : కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**గన్నవరం (కేసరపల్లి), నవంబర్ 2, మేజర్ న్యూస్ :** గుంతల రహిత జిల్లా లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ (మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ) కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం గన్నవరం మండలం లోని కేసరపల్లి గ్రామంలో ఆయన స్థానిక కూటమి నాయకులు, ఇతర అధికా రులతో కలిసి రహదారుల మరమ్మతు లకు శంకుస్థాపన చేసి పనులను ప్రారం భించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టేందుకు కేసరపల్లి నుంచి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలలోని రహదారుల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొదటి ప్రాధాన్యతగా 45 పనులకు సంబంధించి రూ.14.76 కోట్లు మంజూరయ్యాయని, వీటికి అదనంగా మిగిలిన పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు మిగతా 2లో...



## హెల్మెట్‌ను భారంగా కాదు..

# బాధ్యతగా స్వీకరించాలి



**రహదారి ప్రమాదం అంటే మనిషి రోడ్డుపై పడడం కాదు.. కుటుంబం రోడ్డుపై పడడం**

**హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యస్థానాలకు చేరండి.**

**కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నేటి కాలంలో జరుగుతున్న ద్విచక్ర వాహన ప్రమాదాలలో సంభవించే అధిక శాతం మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే జరుగుతున్నాయని, కనుక ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడమే కాక, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు హెల్మెట్ ధరించేలా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని, శనివారం మచిలీపట్నంలో నిర్వహించిన స్పెషల్ హెల్మెట్ డ్రైవ్ ర్యాలీలో జిల్లా ఎస్పీ ఆర్.గంగా ధరరావు అన్నారు. కోనేరు సెంటర్ నుండి నిర్వహించిన 2


(మొదటిపేజీ తరువాయి)



## గుంతల రహిత జిల్లానే లక్ష్యం

నాణ్యతతో కూడిన పనులు చేపట్టి వచ్చే సంక్రాంతి లోపు గుంతల రహిత జిల్లా లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని రాష్ట్ర రహదారి రోడ్లు, ప్రధాన జిల్లా రహదారుల మరమ్మతుల నిమిత్తం మొత్తం రూ.3.83 కోట్లు తొలి విడతగా మంజూరైనట్లు, అదేవిధంగా మరో రూ.3.61 కోట్ల పనులకు ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి పంపించినట్లు రహదారులు భవనాల శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి జి.బాలసుబ్రమణ్యం, రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ లోకేష్, గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, ఎంపీడీవో టి.స్వర్ణలత, తహసిల్దార్ శివయ్య, కూటమి నాయకులు వడ్రాణం హరి బాబు, యార్లగడ్డ సతీష్ బాబు, జాస్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదును వేగవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఓట్ల నమోదు వేగవంతం చేయాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఓట్ల నమోదు శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామాల్లో కూటమి నాయకులు ఎమ్మెల్సీ ఓట్ల నమోదు వేగవంతం చేయాలని కోరారు. పట్టభద్రులను గుర్తించి దరఖాస్తు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్సు రఘునాథ్, మేడికొండ విజయ్, కూనప రెడ్డి చంద్రశేఖర్, తుంగల రంగాజీ, కొల్లూరి వాసు, కోట సాయి, మేడేపల్లి పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### మహనీయుల సేవలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించటంలో..

# ముందు ఉంటారు సీఎం చంద్రబాబు



(మొదటిపేజీ తరువాయి)

శోచనీయం అని మంత్రి విమర్శించారు. విజయవాడలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకుడు గొట్టిపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు స్వంత జిల్లా నెల్లూరుకు ఆయన పేరు పెట్టడం జరిగిందని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మహనీయుల సేవలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించటంలో ముందు ఉంటారని మంత్రి వివరించారు.

**బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం**

తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ అధ్యక్ష పదవిని బలహీన వర్గాల వారికి ఇవ్వటం గొప్ప విషయమని మంత్రి అన్నారు. మంత్రి వర్గంలోను,ఇతర పదవులు కేటాయించటంలోనూ బీసీలకు అధిక ప్రాధాన్యత ముఖ్యమంత్రి ఇచ్చారాని మంత్రి పార్థసారధి అన్నారు. ప్రతీ నియోజకవర్గంలో లక్ష మందికి పార్టీ సభ్యత్వం ఉండాలని ముఖ్యమంత్రి లక్ష్యం పెట్టుకున్నారని, ఆ లక్ష్యాన్ని చేరుకోవటానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మంత్రి పార్థ సారధి విజ్ఞప్తి చేశారు. శాసన సభ్యులు గద్దే రామ్మోహన్ రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ, గొట్టిపాటి రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి రోజు ఇళ్లలో దీపం వెలిగించిన ఘనత చంద్రబాబుది



**పామర్రు నవంబర్ 2 మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ పర్వదినాన పేదల ఇళ్లలో దీపం వెలిగించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల కేంద్రమైన పామర్రు సెంటర్లో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద దీపం -2 పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని పరిపాలన సాగించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండటం మన అదృష్టమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజలకు మంచి చేయడం కోసం సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. అభివృద్ధి..సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు, ప్రజలకు మంచి చేసేందుకు సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించడం సంతోషకరమన్నారు. వందరోజుల కాలంలోనే నియోజకవర్గంలో 350 సిసి రోడ్ల నిర్మాణానికి 2.6 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదని పేర్కొన్నారు. అంతేకాక రాష్ట్రంలో రోడ్లపై ఉన్న గుంటలను పూడ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టామన్నారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంటల పూడ్చివేత కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అందిస్తున్నాం అన్నారు. తమను గెలిపించిన ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. విపక్షం నేటికీ భాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, వరదలు వచ్చిన సమయంలో కనీసం బాధితులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. కానీ ఇసుక టెండర్లు, మద్యం దుకాణాల టెండర్లకు మాత్రం పరిగెత్తుకొచ్చారని, డబ్బు సంపాదనే ధ్యేయంగా విపక్ష పార్టీల నాయకులు ఉన్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలలో భాగంగా త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. అలాగే పామర్రు లో 1500 మందికి ఇళ్ల స్థలాల పేరుతో అవినీతికి పాల్పడ్డారని కానీ ఒక్కరికి కూడా ఇంటి స్థలం కేటాయించలేదన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో జరిగిన అవకతవకలను వెలికి తీస్తామని, త్వరలోనే నిజమైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను అందించే ప్రక్రియను చేపడతామన్నారు. నియోజకవర్గ పరిధిలో 59,238 మందికి 4.94 కోట్ల రూపాయల వ్యయంతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతావత్తు కస్తూరి, తహసిల్దార్ గూడపాటి రవికాంత్, ఎండిఓ కె.జ్యోతి, పిడిఎస్ డిటి రంగారావు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సలీం, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్ కుమార్, పరసా సుబ్రహ్మణ్యం, లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్, దాలిపర్తి ప్రసాద్, పామర్రు ఇండియన్ గ్యాస్ యజమాని సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లను ఎమ్మెల్యే కుమార్ రాజా అందజేశారు. అనంతరం స్వయంగా గ్యాస్ బండను భుజంపై వేసుకుని లబ్ధిదారుని ఇంటికి వెళ్లి గ్యాస్ సిలిండర్ ను అందజేయడంతో పాటు ఇంట్లో కాఫీ తయారు చేయడం విశేషం.

# హెల్మెట్‌ను భారంగా కాదు.. బాధ్యతగా స్వీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

హెల్మెట్ ర్యాలీలో, జిల్లా ఎస్పీ స్వయంగా ద్విచక్ర వాహ నాన్ని, హెల్మెట్ ధరించి నడిపి అందరిలో ఉత్సాహాన్ని నింపారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, పాత్రికేయ సోదరులు, విద్యార్థులు, యువకులు ఉత్సా హంగా పాల్గొని హెల్మెట్ యొక్క ఆవశ్యకత గూర్చి అందరికీ అవగాహన కల్పించారు.ఈ హెల్మెట్ ర్యాలీ కోనేరు సెంటర్ నుండి ప్రారంభమై రేవతి సెంటర్, బస్టాండ్ సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాశు పేట, నాయర్ బడ్డి సెంటర్, రామానాయుడుపేట, కోట తుల్లవారి సెంటర్ మీదుగా, మరల కోనేరు సెంటర్ వద్ద ముగించడం జరిగింది. ఎస్పీ ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందిని, విద్యార్థులను, స్థానిక ప్రజలను, ర్యాలీలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపి, ప్రతి ఒక్కరికి కరచాలనం చేసి, మజ్జిగ ప్యాకెట్లను వారి చేతికి అందించారు.ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ రహదారి ప్రమాదం అంటే వ్యక్తి రోడ్డుపై పడడం కాదు, ఒక కుటుంబం రోడ్డున పడడం. అలాంటి రహదారి ప్రమాదాలను నివారించడాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించి, మన తోటి వారిని దృష్టిలో పెట్టుకుని, వాహనాలు నడపాలి. రహదారి ప్రమాదాల్లో అధిక ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వలన జరుగుతు న్నాయి. అనునిత్యం రహదారి ప్రమాదాలను గూర్చి అనేక కథనాలను సామాజిక మాధ్యమాలలో, వార్తాపత్రికలలో చూస్తున్నప్పటికీ, మనకి ఏమీ జరగదులే అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లైట్ తీసుకుంటాము. అలాంటి భ్రమలో ఎవరు ఉండవద్దు. ఈరోజు ఎక్కడో జరిగింది. రేపు మనకి జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ఎందుకు ధరించాలంటే, మనం సరైన మార్గంలో వెళ్తున్నప్పటికీ,



వెనుకగా, ఎదురుగా, పక్కనుంచి వచ్చే వ్యక్తి, మందు తాగి వాహనం నడపవచ్చు. లేదా సెల్ఫోన్లో ముచ్చటిస్తూ నడపవచ్చు. లేదా రాంగ్ రూట్లో ప్రయాణిస్తూ, మనకు ప్రమాదం తెచ్చి పెట్టవచ్చు. వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి, ప్రమాదానికి కారణమైన అది మనకే హాని కలిగించవచ్చు. కాబట్టి హెల్మెట్ మన శరీరంలో ఒక భాగంగా అలవర్చుకోవాలి. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం వలన కొంతమంది ప్రాణాలు కోల్పోతుంటే, మరి కొంతమంది శాశ్వత అంగవైకల్యం కలిగి జీవితాంతం ఇతరులపై ఆధార పడవలసి వస్తుంది. తక్కువ దూరమే కదా, ఇప్పుడే వచ్చేస్తాం కదా అనే ఆలోచనతో చాలామంది హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారు. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ మన ఎదురుగా, వెనుక నుండి వచ్చే వాహనాల వలన మనం ప్రమాదాల బారిన పడవచ్చు. హెల్మెట్ లేకుండా జరిగిన ప్రమాదాలలో ఒక్క చుక్క రక్తం కూడా చిందించకుండానే, అంతర్గత గాయాల కారణంగా, రక్తమంతా బ్రెయిన్లో గడ్డకట్టి బ్రెయిన్ హేమరేజ్ వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉంది. కనుక హెల్మెట్ ను భారంగా కాకుండా బాధ్యతగా స్వీకరించి ధరించాలి. హెల్మెట్ యొక్క ఆవశ్యకత ప్రాముఖ్యత గురించి గతంలో కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.వాటిని దృష్టిలో పెట్టుకుని కృష్ణా జిల్లా ప్రజలందరికీ ఈరోజు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం చేయడం కోసం ఒక ప్రయత్నం ఈరోజు చేశాము దీనిని కృష్ణాజిల్లా ప్రజలంతా స్వీకరించినప్పుడే ఈ కార్యక్రమ ఫలితం మనం చూడగలుగుతాం. కావున మీ అందరి సహకారాన్ని కోరుతున్నాము. నేను మా ఇంట్లో వారిని కూడా హెల్మెట్ లేకుండా బయటికి పంపను మీరు కూడా మీరు హెల్మెట్ ధరిస్తూ మీ కుటుంబ సభ్యులు కూడా ధరించేలా ప్రోత్సహించాలి. బయటకు వెళ్లేటప్పుడు పర్సు, సెల్ఫోన్, ఇతర వస్తువులు మర్చిపోయిన పర్వాలేదు. కానీ మనల్ని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే హెల్మెట్ ను మాత్రం మరవవద్దు. రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రెగ్యులేషన్ కొరకు అనేక అవగాహన కార్యక్రమాలు మునుముందు చేపట్టబోతున్న దీనికి ప్రజల నుండి కూడా పూర్తి సహకారం కావాలని కోరుకుంటున్నాం కాబట్టి ఎవరు కూడా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాన్ని నడపవద్దని కృష్ణాజిల్లా పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తు ఈ కార్యక్రమానికి సహకరించి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి.సత్యనారాయణ, బందరు డిఎస్పి ఎం.డి.అబ్దుల్ సుభాన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ కి ఇతర పోలీసు అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పాండురంగారావును పరామర్శించిన ఎమ్మెల్యే



పామర్రు నవంబర్ 2 మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పామర్రు టౌన్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టంశెట్టి పాండురంగారావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, వల్లూరుపల్లి గణేష్ కుమార్, పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



పామర్రు నవంబర్ 2 మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పామర్రు లో తెలుగుదేశం పార్టీ నాయకుడు కటికోలు రంగారెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్ కుమార్, చాట్ల రమేష్, పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాటి కుటుంబానికి ఆర్థిక సాయం



జి.కొండూరు మేజర్ న్యూస్ : వెల్వడం గ్రామంలో ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు అనారోగ్యం కారణంగా మరణించారు ఈ విషయం తెలుసుకున్న వెల్వడం వైఎస్ఆర్‌సీపీ నాయకులు తోట తిరుపతి రావు శనివారం ఉదయం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి బాధిత కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారుఈ కార్యక్రమంలో కోట సుందరరావు, దొండపాటి రమేష్,సందిపాము నాగేశ్వరరావు,ప్రత్తిపాటి వెంకటరత్నం,ప్రత్తిపాటి దాసు ప్రత్తిపాటి శ్రీను పచ్చిగొల్ల యేసుపదం ప్రత్తిపాటి స్వాములు పాల్గొన్నారు.

## బీచ్‌కి వెళ్ళే దారి బాగుచేపించిన టీడీపీ నేత గోపు సత్యనారాయణ




మచిలీపట్నం మేజర్ న్యూస్ : శనివారం కానూరు గ్రామ పంచాయితీలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ కార్తీమాసం సందర్భంగా పెదపట్నం, తాళ్లపాలెం బీచ్ కి వెళ్ళు ప్రయాణికులకు, అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం తాళ్లపాలెం, కానూరు, పెదపట్నం రోడ్ కి ఇరుపక్కలా అడ్డంగా ఉన్న చెట్లను జేసీబీ సహాయంతో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చెక్క ఏడుకొండలు, బొలిశెట్టి నాని, వీర చిన్న తదితరులు పాల్గొన్నారు.

### మంచి ప్రభుత్వమని పేరు తెచ్చుకునేలా...

# కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది





మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

నందివాడ, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రజలకు మంచి చేస్తూ.. మంచి ప్రభుత్వమని పేరు తెచ్చుకునేలా.. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ...గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని పలు రహదారులకు..అత్యవసర మరమ్మత్తులు, గుంతలు పూడ్చేందుకు రూ. 3.88 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మండలంలోని పేద లింగాల,చిన లింగాల రహదారి అత్యవసర మరమ్మత్తు పనులను శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ వైకాపా పాలనలో పంచాయతీ వ్యవస్థను సర్వనాశనం చేశారని మండిపడ్డారు.గ్రామీణ వ్యవస్థలను బలోపేతం చేయాలనే తలంపుతో రాష్ట్రంలోని పంచాయతీలకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వం.. పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులను.. గత ప్రభుత్వం మాదిరి పక్కదారి పట్టించకుండా.. గ్రామాల అభివృద్ధికి.. పూర్తిగా పంచాయతీలకే కేటాయిస్తుందని ఆయన తెలియజేశారు. అర్బన్ ఏరియాలతోపాటు గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని రావి ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలో...గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.23 కోట్లు..గుడివాడ పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరై.. గ్రామాల్లో నిర్మాణ పనులు కూడా ప్రారంభమైనట్లు రావి తెలియచేశారు. గుడివాడ నియోజక అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కృషి చేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రామును ప్రజలు ఆశీర్వదించాలని రావి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, కగ్గా రామారావు, తాతినేని మురళి, భద్రరావు, దిలీప్, నాని, గండికోట నరసింహారావు, కమతం రాజు, చాట్రగడ్డ రవి,మద్దాలి ఇస్సాక్, ప్రదీప్, దాసం చిన్న రాంబాబు, కొలకలేటి సతీష్, ఆత్కూరు వెంకటరమణ, పెద్దిబోయిన సాంబశివరావు, నంబూరు రాకేష్, రామకుర్తి సాల్మన్ రాజ్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు.. పలువురు కూటమినేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా మందా వజ్రయ్య



నందిగామ, నవంబర్ 2, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు రాష్ట్రవ్యాప్తంగా 62 అసెంబ్లీ నియోజకవర్గాలకు నియోజకవర్గ సమన్వయకర్తలను నియమించారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గానికి నాపై ఎంతో నమ్మకం ఉంచి నన్ను సమన్వయకర్తగా నియమించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి కి మంద వజ్రయ్య ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్ర కిరణ్ కి ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మొవ్వ.మోహన్ రావు కి,నందిగామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేటి సతీష్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వజ్రయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియోజక సమన్వయకర్తగా నియమించినందున నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచనలు సలహాలతో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ కి పూర్వవైభవం వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటమూల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



పెదన, మేజర్ న్యూస్ : శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరులో జరిగిన జిల్లా స్థాయి రగ్బీ పోటీల య0దు ఉత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు చె0దిన 4 గురు విద్యార్థులు ఆ0డర్ 17 రాష్ట్ర స్థాయి పోటీలకు క్రిష్ణా జిల్లా జట్టు తరఫున ఆడటానికి ఎంపికయ్యారని తోట మూల బట్ల మోహనరావు హైమావతి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చింతలపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు బొడ్డు ప0దు, బొడ్డ చరణ్,దాసరి సాగర్,బైలపాటి జై రాజు,లను, శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు గండు నరసింహారావు ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కేంద్రం ఏర్పాటు

కోడూరు, మేజర్ న్యూస్ : కోడూరు ప్రధాన సెంటర్లో కోడూరు టీడీపీ, జనసేన నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్తు కొరకు కూటమి సమర్థ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శాసన మండలికి ఎంపిక కావాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. నేటినుంచి ఈనెల ఆరవ తారీఖు వరకు ఈ ఓట్ల నమోదు కేంద్రం కొనసాగుతుందని కోడూరు మండలంలోని పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు, పూత బోయిన శ్రీనివాసరావు, వేములపల్లి రాజేష్, ఉల్లి శేషగిరిరావు,గాదె రమేష్, గోగినేని సోమశేఖరరావు, పిల్లి మల్లికార్జున రావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, కాగిత ప్రసాద్,ఆకిటిల్ల రవీంద్ర మహమ్మద్ ఇమ్రాన్, ఎలవర్తి వెంకటేశ్వరరావు మేడా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




కోడూరు, మేజర్ న్యూస్ : శనివారం ఎస్ఐ కె.చాణక్యకి రాబడిన సమాచారం ప్రకారం మందపాకల గ్రామంలోని ఆర్పిఎం చర్చి దగ్గర గల బడ్డీ కొట్టు వద్ద కడవకొల్లు శ్రీనివాసరావు అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్నాడని సమాచారం రాగా ఎస్ఐ తన సిబ్బందితో అతనిని పట్టుకుని అతని వద్ద ఉన్న ఎనిమిది మద్యం సీసాలను సీజ్ చేసి అతని మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా కోడూరు ఎస్ఐ కె.చాణక్య మాట్లాడుతూ మండల పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే ఎస్ఐ కె.చాణక్య నెం.9440796468, స్టేషన్ ల్యాండ్ లైన్ నెం. 08671276333 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది.

# తస్మాత్ జాగ్రత్త... తాగి వాహనాలు నడిపితే భారీగా జరిమానాలు









## నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్

## నెల రోజుల వ్యవధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 249 మందికి జరిమానా విధించిన న్యాయమూర్తులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎస్.వి.రాజ శేఖర బాబు ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సాంకేతికతను ఆధారంగా చేసుకుని ట్రాఫిక్ రద్దీ నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో మద్యం మత్తులో, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలన అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుతున్నాయని, ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి అదేశాల మేరకు నగరంలో ప్రతిరోజూ వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై ట్రాఫిక్ పోలీస్ వారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో అక్టోబర్ 2వ తేది నుండి నవంబర్ 2వ తేది వరకు నెల రోజుల వ్యవధిలో నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో ప్రతి రోజు రాత్రి సమయాలలో ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్, డ్రైవ్ తనిఖీలను నిర్వహించి 249 మంది మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను అదుపులోనికి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. వారిని సంబంధిత న్యాయస్థానం లలో ప్రవేశపెట్టగా సంబంధిత న్యాయస్థాన గౌరవ న్యాయమూర్తులు ఆర్.వి.శర్మ, లెనిన్ బాబు 249 మందిలో 40 మందికి ఒక్కొక్కరికి రూ.15,000ల చొప్పున మిగిలిన 209 మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనం నడపడం వలన జరుగుతున్నాయి. ఒక ప్రమాదం వలన ఎన్నో కుటుంబాలు చిన్నా బిన్నం అవుతున్నాయి. ఒక వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం చేయడం వలన తనతోపాటు ఎదుటి వ్యక్తి, అతని కుటుంబం ఇబ్బందులు పడటం జరుగుతుంది.

**మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి జైలుకు వెళితే.. :**

విద్యార్థులు వారికి ఉద్యోగ అవకాశాలు, ఫారెన్ పాస్ పోర్ట్ వంటి విషయాలలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వుంటుంది. ఉద్యోగస్తులు వారి ఉద్యోగాల నుండి తొలగించే ప్రమాదం వుంది. కోర్ట్ వారు కుడా మద్యం సేవించి వాహనాలు నడపడాన్ని త్రీవ్రంగా పరిగణిస్తున్నారు. ?మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పలుమార్లు పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ లను కూడా రద్దు చేయడం జరుగుతుంది. ప్రజలు, వాహన చోదకులు భారత ప్రభుత్వం యొక్క నూతన మోటార్ వెహికల్ నియమావళిని అనుసరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు విధిగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలనీ, కారులో ప్రయాణిస్తున్న వారు సీట్ బెల్ట్ ను, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మోటార్ వెహికల్ నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా






**పామర్రు నవంబర్ 2 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ – సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శనివారం మండల పరిధిలోని కురుమద్దాలిలో గల రూరల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో జాబ్ మేళా నిర్వహించారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళాలో కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని వారు తెలిపారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన వారికి త్వరలో నియామక పత్రాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది టి. గుణ రంజన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు







**కోడూరు, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం పర్రచివర శివారు దుర్గా ప్రసాదపురంలో గురువారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మెండు నాగమ ల్లేశ్వరరావు కుటుంబాన్ని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహకారం అందిస్తామన్న సింహాద్రి రమేష్ బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం పర్రచివర శివారు పెదగౌడపాలెంలో ఇటీవల చిన్న వయసులోనే మరణించిన పరిశె శివరామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. అతని తండ్రి కొండలరావును కలసి పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్రంకుల పిఏసీఎస్ అధ్యక్షుడు తోట సాయిబాబు, ఎంపిటిసి సభ్యుడు బుడిపల్లి బసవయ్య, రాష్ట్ర కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మద్ది చిన్నారి, డిసి మాజీ ఛైర్మన్ బీసాబత్తుని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### ట్రాఫిక్ నియంత్రణ కొరకు

## ట్రావెల్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నియంత్రణ కొరకు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో ట్రాఫిక్ సిబ్బంది, ట్రావెల్స్ అసోసియేషన్ సభ్యులతో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను రోడ్డు మీద నిలిపివేయకుండా ప్రజలకు ట్రాఫిక్ సంబంధిత అంతరాయం కలగకుండా ఉండేందుకు, ట్రాఫిక్, నగరపాలక సంస్థ, ట్రావెల్స్ నుండి సంయుక్తంగా ఈ సమస్యను పరిష్క రించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రసన్న కుమార్, ఇతర ట్రాఫిక్ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బస్ ఆపరేటర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ రూ.5వేల ఆర్థిక సహాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన ప్రత్తిపాటి రాజా రావుకి చెందిన తాటాకు ఇల్లు దీపావళి రోజున ప్రమాదవశాత్తు కాలిపోయినది ఆ కుటుంబానికి మల్లవోలుకి చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినది ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌశల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ప్రత్తిపాటి నరేంద్ర నాగరాజు, చిట్టబ్బి, తదితర హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

### ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో వచ్చినన్ని దైవ కార్యక్రమాలు ఏ నెలలో రావని అందువల్ల ప్రతి ఒక్కరూ కార్తీక మాసంలో ఆధ్యాత్మిక, దాన, సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పిలుపునిచ్చారు. హరి హరులకు ప్రియమైనది కార్తీక మాసం అని ఈ నెలలో నిర్వహించే శివాభిషేకాలు, దాన ధర్మాలకు విశేషమైన ఫలితం కలుగుతుందని ఎస్.ఎస్.ఆర్.పేర్కొన్నారు. కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా శనివారం రోజున హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో శివాభిషేకాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఇక్కడ జరుగుతున్న శివాభిషేకాల్లో పాల్వంచ రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ గూడూరి సత్యనారాయణ మూర్తి, విశ్వభారతి దంపతులు హాజరవుతారు. ఈ నేపథ్యంలో వారు శనివారం నిజాంపేట్ ఆలయానికి విచ్చే శారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త కూనిశెట్టి నందకిషోర్, రాయపాటి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు తప్పక పాటించాలి

### వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ రాజు

**కంచికచర్ల నవంబర్ 2 మేజర్ న్యూస్ :** నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తప్పవని ఎస్ఐ బి రాజు హెచ్చరించారు. శనివారం స్థానిక ప్రధాన రహదారిపై వాహనాలను సిబ్బందితో కలిసి ఎస్ఐ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,పత్రాలు అన్ని కలిగి ఉండాలని లేని యెడల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని. అతివేగంగా వాహనాలను నడప రాదని సూచించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నట్లయితే చర్యలు తప్పన్నారు.ఆటోలు,ట్రాక్టర్లు నడిపేటప్పుడు లౌడ్ స్పీకర్లు వాడ రాదన్నారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే సహించేది లేదన్నారు. వాహన పత్రాలు లేనివారికి జరిమానా విధించారు.

## మానవత్వం చాటుకున్న పారిశ్రామిక వేత్త విక్కుర్తి



**కోడూరు, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం పర్రచివర పంచాయతీ శివారు దుర్గాప్రసాద్ పురంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన మెండు నాగమల్లేశ్వర్ రావు కుటుంబాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాస్ నాగమల్లేశ్వర్ రావు కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వెంట ఆయన సోదరుడు విక్కుర్తి రాంబాబు, భూపతి నాంచారయ్య, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీను, గోపి, బలరాం, భూపతి సుబ్రహ్మణ్యం, బర్మా బుజ్జి, నాగేంద్రం, రవీంద్ర, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం అండగా ఉంటుంది ధైర్యంగా ఉండండి

### ముంపు పొలాలు పరిశీలించిన శ్రీనివాస్



**కోడూరు, మేజర్ న్యూస్ :** ముంపు కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పారిశ్రామికవేత్త, వీవీఆర్ ఫౌండేషన్ అధినేత విక్కుర్తి శ్రీనివాస్ రైతులకు భరోసా ఇచ్చారు.. కోడూరు మండల పరిధిలోని పాలకాయతిప్ప, రామకృష్ణాపురం ప్రాంతాల్లో సముద్రపు నీరు ఎగదట్టి ముంపుకు గురైన పంట పొలాలను విక్కుర్తి శ్రీనివాస్ పరిశీలించారు.. గడచిన అయిదేళ్లుగా అవనిగడ్డ నియోజకవర్గంలో మురుగునీటి పారుదల వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని దాని ఫలితమే ఈ ముంపు అని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రైతు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత పెరిగిందని అందులో భాగంగానే సముద్రపు నీరు పొలాల పైకి రాకుండా ఉండేందుకు అవుట్ ఫాల్ స్లూయిస్ లో ఆధునీకరణకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని అన్నారు.. 35 కోట్లతో వీటి ఆధునీకరణ జరుగుతుందని, ఇటీవల డిజైన్స్ కమిటీ కూడా నియోజకవర్గంలో పర్యటించి అవుట్ ఫాల్ స్లుయేజ్ లను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపిందన్నారు. కోడూరు మండలంలోని నాలుగు వేల ఎకరాల రైతులు అయిదేళ్లుగా పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకు వెళతానని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు.. ఈ పర్యటనలో స్థానిక తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.



# మరుగున పడిన మారుమూల రోడ్లు సైతం అభివృద్ధి

### పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా



**పామర్రు నవంబర్ 2 మేజర్ న్యూస్ :** దశాబ్దాల కాలంగా మరుగునపడి ఎటువంటి మరమ్మతులకు నోచుకోని గ్రామాల్లోని మారుమూల రోడ్లను సైతం అభివృద్ధి పరిచేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం పామర్రులోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, అంతేకాక ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో పారదర్శకంగా పనులను చేపడుతున్నామని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమారు 23 కోట్ల రూపాయల వ్యయంతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఇంకా ప్రారంభించని పనులను కూడా వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. అంతేకాక జిల్లా నుండి నూతనంగా మంజూరైన కోటి 35 లక్షల రూపాయలు నిధులతో పనులు చేపట్టేందుకు గ్రామాల్లో అత్యవసర పనులను గుర్తిస్తున్నామన్నారు. అనంతరం వాటికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి జిల్లా కలెక్టర్ కు పంపనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం పాలనలో ఏమాత్రం మరమ్మతులకు సైతం నోచుకోకుండా పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఆర్ అండ్ బి రహదారుల మరమ్మతుల పనులను ప్రారంభించామన్నారు. గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే నియోజకవర్గంలోని రోడ్లకు నిధులు మంజూరయ్యాయన్నారు. అంతేకాక మరో 13 రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదన పంపామని, అవి కూడా మంజూరు కాగానే ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. రానున్న కాలంలో ఆర్ అండ్ బి రహదారులతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు జన్ను శోభన్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాటిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

# ఇళ్ళలో దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, ప్రయాణం చేయు సమయంలో ఏమరపాటుగా ఉండటం వలన జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ, కే.తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్ ఏడీసీపీ ఎం. రాజా రావు పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో, అపార్ట్మెంట్ల లోని ప్రజలకు దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన కాలనీ లోని ప్రజలకు నివసిస్తున్న ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి, నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పోలీస్ కమీషనర్ ప్రవేశపెట్టిన ఈ-పహారా గురించి, డైయల్ 100, 112, 1930, ఎల్ హెచ్ఎంఎస్ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి, సైబర్ క్రైమ్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి ఏ విధంగా వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అబ్దుల్ సలాం సమావేశంలోని ప్రజలతో మాట్లాడుతూ, ఊరు వెళ్ళే సమయంలో తప్పనిసరిగా లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఎల్ హెచ్ఎంఎస్ యాప్ ను ఉపయోగించుకోవాలని, దీని వలన ఎవరైనా దొంగ ఇంటిలోనికి వస్తే వెంటనే అలారం మోగడం తోపాటు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరి దొంగలను పట్టుకోవచ్చు, దొంగతనం జరగకుండా చూడవచ్చని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను లాకర్స్ లలో పెట్టుకోవాలని, పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా ఈ పహారా యాప్ ద్వారా బీటు పోలీస్ వారికీ త్వరితగతిన సూచనలు అందించడానికి ఉపయోగపడుతుందని వివరించారు. అదేవిధంగా అపార్ట్మెంట్ల పరిసరాలను పరిశీలించి చుట్టూ లైటింగ్ పెంచుకోవాలని, సెక్యూరిటీ పరంగా సి.సి.కెమెరాలను, వాచ్ మెన్ లను ఏర్పాటు చేసుకోవాలని, సదరు వాచ్ మెన్లు అపార్ట్మెంట్ వద్దకు రాత్రి సమయంలోనే కాకుండా పగటి సమయంలో ఎవరు వచ్చిన వారిని ఎవరు ఎందుకు వచ్చారు అని ప్రశ్నించే విధంగా తగు సూచనలు ఇవ్వాలని ఈ విధంగా అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.

# కలంకారి పరిశ్రమను అభివృద్ధి చేద్దాం

## ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్




**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన వేలమంది కార్మికులకు ఉపాధి కల్పించే కలంకారి క్లస్టర్ ఏర్పాటుకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కలంకారి పరిశ్రమ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు కలంకారి ఆర్టిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సౌజన్యంతో (ఎం.ఎస్ ఎం. ఈ.) ఆధ్వర్యంలో పట్టణంలో దేవాంగ కళ్యాణ మండపంలో శనివారం కలంకారీ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ క్లస్టర్ ఏర్పాటు అయితే కలంకారి వస్త్ర ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. కలంకారి పరిశ్రమ అభివృద్ధి పట్ల ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు. సభకు సారథ్యం వహించిన రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ పదివేల మంది కలంకారీ కళాకారులు ఉన్న పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కలంకారి వస్త్రాలను తయారు చేయడంలో ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మంత్రి రవీంద్రల సహకారంతో క్లస్టర్ ఏర్పాటుకు సంకల్పించామని అన్నారు. క్లస్టర్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను జిల్లా పరిశ్రమల శాఖ జిఎంఆర్ వెంకట్రావు వివరించారు. వ్యక్తిగతంగా వ్యాపారాలు చేసుకునే కలంకారి వ్యాపారులకు క్లస్టర్ వల్ల ఎటువంటి నష్టం జరగదని ఆయన స్పష్టం చేశారు.

ప్రముఖ కలంకారి పారిశ్రామికవేత్త పిచ్చుక భీమలింగ నాగేంద్రరావు మాట్లాడుతూ ఇక్కడి కలంకారి పరిశ్రమ అభివృద్ధికి వాటర్ ట్యాంకు, మెటీరియల్ బ్యాంకు, ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు, మచిలీపట్నం జ్యువలరీ పార్క్ అధ్యక్షుడు పి సుబ్బారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల.శ్యామలయ్య, శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ బల్ల ప్రసాద్, మాజీ ఫ్లోర్ లీడర్ కట్ట మూర్తి, జంపాన. శ్రీనివాసరావు, కట్ట మునేశ్వరరావు భూసం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.




### అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ

# కోఆర్డినేటర్‌గా అందే శ్రీరామ్మూర్తి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా అందే శ్రీరామ్మూర్తి నియమించినట్లు అధినాయకత్వం నుంచి ఆదేశాలు అందినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలియజేశారు స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో అందే శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ నియోజవర్గ కోఆర్డినేటర్ ఏ నియమించినందుకు ఏపీ పిసిసి అధ్యక్షురాలికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . పార్టీ ఆదేశాల మేరకు అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ప్రజల ముందుండి పోరాటం చేస్తానని నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాన న్నారు. పార్టీ కోఆర్డినేటర్ గా నియామించేదుకు సహకరించిన సిడబ్ల్యుసి నెంబర్ గిడుగు రుద్రరాజుకి, దనేకుల మురళికి, వింత సంజీవ రెడ్డికి, కృష్ణాజిల్లా ఇన్చార్జ్ బాబ్జి కి ధన్యవాదాలు చెప్పారు.

# సాయిబాబా గుడి నిర్మాణాన్ని అడ్డుకున్న ఎన్టీపీఎస్ అధికారులు







**తమది కానీ స్థలంపై కన్నేసిన ఎన్టీటీపీఎస్**

**ముస్లింలకు సంబంధించిన స్థలంలో గుడి నిర్మాణం**

**కాసుల కోసం చక్రం తిప్పుతున్న ఎన్టీటీపీఎస్ అధికారి**

**మున్సిపాలిటీలో ఇబ్రహీంపట్నం మండల ఆర్ఐ పెత్తనం**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి పట్టణం గజరాజు చెరువు పక్కన ఉన్న సర్వే నెంబర్ 433 లో సాయిబాబా గుడి నిర్మాణం ప్రారంభించారు. ఆగస్టు నెలలో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి రెండు రోజుల క్రితం గుడి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. శనివారం డాక్టర్ ఎన్టీపీఎస్ కు సంబంధించిన సిఆర్పిఎఫ్ సిబ్బంది గుడి నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఎంపీటీపీఎస్ అధికారుల సమాచారంతో మున్సిపాలిటీలో పరిధిలో ఉన్న స్థలంలో ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ అధికారి తల దూర్చారు. గుడి నిర్మాణం ఆపేయాలని,బ్యానర్లు తొలగించాలని ఎన్ టి టి పి ఎస్ అధికారుల ప్రోత్బలంతో వారికి అనుకూలంగా నానా రభస చేశారు. సమాచారం అందుకున్న గుడి నిర్మాణ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు అల్తాఫ్ బాబా బాబా సంఘటన స్థలానికి చేరుకొని రెవిన్యూ అధికారికి వివరణ ఇచ్చారు. వారి మాట వినకుండా రెవెన్యూ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. దీంతో అసలు ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు స్థలంలో రెవిన్యూ అధికారులకు ఏం పని అని,అసలు ఎన్టిపి అధికారుల పరిధిలో స్థలం ఎలా ఉందో పత్రాలు చూపాలని ప్రశ్నించారు.433 సర్వే నెంబర్లు 11.33 ఎకరాలు వక్ఫ్ బోర్డు స్థలం అని పత్రాలు చూపించారు.గజరాజు చెరువు ఎన్టీవీ అధికారులకు చెందిదా, లేక ఎన్టీపీఎస్ అధికారుల కన్నుపడ్డ ప్రతి భూమి వారిదేనా అని సమాధానం చెప్పాలన్నారు. ఎన్ టి టి పి ఎస్ వాళ్ళు సమాధులు, చెరువులు, దర్గాలు, గుళ్ళు మింగేస్తారా అని ఘాటుగా స్పందించారు. ఇక్కడే గతంలో సచివాలయం, ఈఎస్ఐ హాస్పిటల్, కమర్షియల్ కాంప్లెక్స్ కట్టినప్పుడు ఎన్టిపిఎస్ అధికారులు ఏం చేశారని ప్రశ్నించారు. అప్పుడు కూడా తాము అడ్డుకున్నామని, అప్పటి కలెక్టర్ అభివృద్ధి కోసం అని చెప్పడంతో సమ్మతించామన్నారు. ఇప్పుడు కూడా అందరూ కలిసి ఉండాలని ఉద్దేశంతో అన్ని మతాలను గౌరవించాలన్న సహృదయంతో గుడి నిర్మాణానికి మద్దతు తెలిపామని దీనిని అడ్డుకోవడం ఎన్టీటీపీఎస్ అధికారుల దుశ్చర్యగా అని మండిపడ్డారు. ఇక్కడ గుడి నిర్మాణానికి గతంలోనే పంచాయతీ తీర్మానం ఉందని,15 సంవత్సరాలుగా సాయిబాబా పూజలు, ప్రతి గురువారం అన్నదానం జరుగుతున్నాయని ఇప్పుడొచ్చి అడ్డుకోవడం తగదని హెచ్చరించారు. ఈ వ్యవహారం అంతా ఎన్ టి టి పి ఎస్ లో ఒక అధికారి కాసుల కోసం చేస్తున్నట్లు తెలిపారు. చందాలతో గుడి నిర్మాణం చేస్తుంటే కాసుల కోసం కక్కుర్తి పడుతున్న అధికారులు తిరును తప్పుపట్టారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి గుడి నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని కోరారు. లేనిపక్షంలో ప్రత్యక్ష నిరసనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సలహాదారులు మాజేటి జవహర్ లాల్, ప్రెసిడెంట్ చట్టు శ్రీనివాసరావు, సెక్రటరీ పామర్తి రాంబాబు, కోశాధికారి రవిఆర్గనైజర్ బాలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి ఫెన్సింగ్‌లో సత్తా చాటాలి

**గన్నవరం, నవంబర్ 2, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి ఫెన్సింగ్ లో సత్తా చాటి రాష్ట్రానికి వన్నె తేవాలని గన్నవరం మండల రెవెన్యూ అధికారి కట్టా వెంకట శివయ్య అన్నారు. గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్ కు చెందిన ధనాల నాగ ప్రత్యూష, కృష్ణ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో శాబర్ విభాగంలో పసిడి పతకం కైవసం చేసుకుంది. ఈనెల 6 నుండి జమ్ములో జరగబోయే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైంది. అలాగే ధనాల నాగ పియూష సంధ్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైఖ్య అండర్ 17 ఫెన్సింగ్ పోటీల బాలికల వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించి ఈనెల 17 నుండి జమ్ములో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. బాలికల అండర్ - 14 బాలికల ఫెన్సింగ్ ఇప్పీ వ్యక్తిగత విభాగంలో, జట్టు విభాగంలో మానికొండ సాయి సత్య చిన్మయి కాంస్య పతకాలు సాధించింది. ఈనెల 12 నుండి జమ్ములో జరగబోయే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైంది. అలాగే మానికొండ సాయి ప్రశాంత్ అండర్ 14 బాలుర విభాగం శాబర్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించి జమ్ము జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనాడు. ఈ క్రీడాకారులు పతకాలు సాధించిన సందర్భంగా గన్నవరం ఎమ్మార్వో శివయ్య శనివారం తమ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కూడా చక్కటి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాష్ట్రానికి పేరు తేవాలని క్రీడాకారులను కోరారు. ఈ క్రీడాకారులకు ఉత్తమ శిక్షణను ఇచ్చి ప్రోత్సహించిన శిక్షకులు గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు నాగరాజును, తండ్రి చైతన్యను ప్రశంసించారు. కాగా ప్రత్యూష ప్రస్తుతం విజయవాడ ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తోంది. అలాగే ప్రియూష గన్నవరం సెయింట్ జాన్స్ హై స్కూల్లో పదో తరగతి విద్యను అభ్యసిస్తోంది. సాయి సత్య చిన్మయి గన్నవరం జిల్లా జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తోంది. సాయి ప్రశాంత్ శ్రీ మల్లికార్జున హై స్కూల్ లో ఆరో తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు.

## అనుమతి లేకుండా ఫ్లెక్సీలు కట్టరాదు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అనుమతి లేకుండా ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి మురళీధర్ హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషనులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫ్లెక్సీల ఏర్పాటుకు పంచాయతీ, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాలన్నారు. ఇతరుల, సమూహాల, వర్గాల మనోభావాలు దెబ్బతీసేలా ఫ్లెక్సీలు వేయిస్తే వాటిని తయారు చేయించే వారితో పాటు, ముద్రించే వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా వేడుకలకు అనుమతి తీసుకొని ఏర్పాటు చేసుకునే ఫ్లెక్సీలు సందర్భం పూర్తి కాగానే తొలగించాలని స్పష్టం చేశారు. సమస్యలు సృష్టించే ప్రదేశాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని ఇప్పటికే సంబంధిత శాఖలకు లేఖలు రాసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పదేపదే ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో పోస్టు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తో పాటు రౌడీషీట్లు కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఐలు యువ కుమార్, ఈశ్వరరావు, ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్న అధికారులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆకస్మిక దాడులు చేసి నాలుగు కేసుల అక్రమ మద్యం కేసులు స్వాధీనం చేసుకున్నట్లు విజయవాడ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ఐ ఎం.రామ శేషయ్య తెలిపారు. శనివారం అవనిగడ్డ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్ ఈడీ ఆదేశాలతో నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాల్లో ఆకస్మిక దాడులు చేసినట్లు తెలిపారు. కోడూరు, నాగాయలంక మండలాల్లో 197 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# ఫిర్యాదులు ఇస్తేనే కాకుండా ఫిర్యాదులు రాకుండా పనిచేయాలి





- ప్రజల సమస్యలను సంయుక్త పరిశీలనతో పరిష్కరించండి
- నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల నుండి నిత్యం ఫిర్యాదులు వస్తేనే పనిచేసేలా కాకుండా ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా ఉండే టట్టు పనిచేయాలని, ప్రతి సచివాలయం పరిధిలో నిత్యం పర్యవేక్షిస్తూ సంయుక్త పరిశీలనలో ప్రజల సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సచివాలయం సెక్రటరీలతో అన్నారు. శనివారం ఉదయం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 286 సచివాలయాల ప్రణాళిక, శానిటరీ, ఎమినిటీస్, సెక్రటరీలతో సంయుక్త పర్యవేక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత రెండు వారాలుగా చేస్తున్న సంయుక్త పర్యవేక్షణలో సెక్రటరీలు గుర్తించిన సమస్యలేంటి వంటి విషయాలపై చర్చించారు. సంయుక్త పరిశీలన చేస్తున్నప్పటికీ ప్రజలకు ఇంకా సమస్యలు ఎందుకు ఉన్నాయి వంటి విషయాలపై విశ్లేషించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు సర్కిలలోనూ, సర్కిల్ కి ఒక సచివాలయం బృందంతో వారు ఈ సంయుక్త పరిశీలనలో ఏమి గమనించారు ఎటువంటి సమస్యలను పరిష్కరించారు. ప్రజల స్పందన ఎలా ఉంది అన్న అంశాలపై అడిగారు. అనధికార కట్టడాలు, ఖాళీ స్థలాలు, వ్యర్థాలను ఇంటి వద్దనే వేరు చేయడం లాంటి విషయాలపై సెక్రటరీలతో చర్చించి ప్రజలకు ప్లాన్ లేనిదే ఇల్లు కట్టరాదని, ఖాళీ స్థలాలలో వ్యర్థాలు వేయకూడదని, తడి చెత్త పొడి చెత్తను ఇంటి వద్ద నీ పేరు చేయడం లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. సచివాలయం సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేస్తే ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించగలరన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కాదు, ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని సచివాలయం సిబ్బందికి స్ఫూర్తిని నింపి, సెక్రటరీలు అందరూ వారి సచివాలయ పరిధిలో ఉన్న సమస్యలపై ఇళ్లపై కచ్చితమైన అవగాహన ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ సిటీ ప్లానర్లు,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సచివాలయం స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

## బహుమతులు అందజేసిన మాజీ హోంమంత్రి వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు శనివారం అందజేశారు. మైలవరంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. సరస్వతి ఫౌండేషన్ నిర్వాహకులు కుదుముల తిమ్మారెడ్డి అండ్ సన్స్ ఆధ్వర్యంలో 'ప్రతిభ పురస్కార అవార్డ్స్'ను అందజేశారు. మైలవరం మండలంలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15వేల ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేలు, మరో 11 మందికి రూ.3,000 చొప్పున రూ.33 వేలు నగదు బహుమతిని అందజేశారు. మొత్తం 13 మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ.58 వేలను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్న స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతిభ చూపించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు సమయస్ఫూర్తి, తెలివితేటలు, కార్యదీక్ష, పట్టుదల, పోటీతత్వం కలిగి ఉండాలన్నారు. ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న సరస్వతి ఫౌం డేషన్ నిర్వాహకులు కుదుముల తిమ్మారెడ్డి అండ్ సన్స్‌ను అభినందించారు. అనంతరం వసంత నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత నేత లంకా లితీష్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంకా లితీష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం మైలవరం పట్టణంలో శనివారం విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. లంకా లితీష్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన యూనియన్ హాస్పిటల్స్ నేతృత్వంలో మైలవరం పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారుఈ శిబిరంలో స్థానికులు, మైలవరం పట్టణ ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరానికి హాజరైన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. విజయవాడకు చెందిన యూనియన్ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారుతొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి, దివంగత నేత, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, కింజారపు ఎర్రంనాయుడు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన ప్రజలకు స్మరించుకున్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో జాతీయస్థాయిలో ఎర్రం నాయుడు కూడా అత్యుత్తమ సేవలను అందించారని పేర్కొన్నారు.అనంతరం చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరావు మాట్లాడుతూ జన్మదినోత్సవాలను పురస్కరించుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్న ఎన్టీఆర్‌తో ఉన్న అనుబంధాన్ని, కింజారపు ఎర్రంనాయుడు చేసిన సేవలను గుర్తు చేశారు. ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం మహనీయుల బాటలో పయనిస్తూ పేదల సంక్షేమంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లంక లితీష్ అనుచరులు జై చంద్రబాబు, జై లోకేష్, జై వసంత కృష్ణప్రసాదు అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ హోం మంత్రివర్యులు వసంత నాగేశ్వరావు ని, అక్కల గాంధీ ని ఘనంగా సత్కరించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగు యువత అధ్యక్షులు లంకా లతీష్, ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాలతో, మత్తు పదార్థాలతో..
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నందివాడ, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాలమేరకు రూరల్ సీ.ఐ సోమేశ్వరరావు పర్యవేక్షణలో నందివాడ ఎస్సై కె. శ్రీనివాస్ శుక్రవారం రాత్రి పోలుకొండ గ్రామాన్ని సందర్శించి సదరు గ్రామప్రజలకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు, డయల్ 100, దొంగతనాలు, ఇతర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి గంజాయి వంటి మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్థుతం పరిస్థితులల్లో తల్లితండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు వారి ప్రవర్తన కనిపెట్టుకుంటూ ఉండాలన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు వారిని దూరంగా ఉంచాలన్నారు. అక్రమద్యం రవాణా బెల్ట్ షాపులు నిర్వహించిన ఎవరైనా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, అలాంటి వాటిని ఎవరైనా ప్రోత్సహించిన,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు సంచరించినా,ప్రజల వ్యక్తిగత సమాచారాలు సేకరించడం, ఓ.టి.పి చెప్పమనడం లాంటి సైబర్ నేరాలకు పాల్పడే వారి సమాచారం ముందుస్తుగా ప్రజలు పోలీస్ వారికి తెలియపరచాలని ఎస్సై కె.శ్రీనివాస్ కోరారు.

# టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**కార్యకర్తల సంక్షేమమే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లక్ష్యం**

**అందుకు ఎనలేని కృషి చేస్తున్నారు : సీనియర్ నాయకులు జంపాల**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం గ్రామం 24 వ డివిజన్ లోటీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి 24 వ డివిజన్ లో విశేష స్పందన లభించింది తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు. అందుకు వారు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ బీమా సభ్యత్వ నమోదు కార్యకర్తల జీవితానికి భరోసా అని తెలిపారు. వంద రూపాయలు చెల్లించిన సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిసుందన్నారు. విద్య, ఉపాధి కోసం పార్టీ సహాయాన్ని అందిస్తుందన్నారు. ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, నియోజకవర్గ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. టీడీపీ అభిమానులు, మద్దతుదారులు సభ్యత్వ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు కౌన్సిలర్ చనుమోలు నారాయణ పులిదాస్ కూచిపూడి దిలీప్ కుమార్ బండారు నాగేంద్ర బాబు బండ్ల పూర్ణ చంద్రశేఖర రావు స్టిక్కరింగ్ మోహన్ మాబు సుభాని, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999